## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం.. మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:269 | గురువారం 01 05 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





# సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

## సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి




2లో

- మృతులు కుటుంబాలకు సానుభూతి
- 2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ
- ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్



- ఘటనపై మంత్రులు..,అధికారులతో టెలికాన్ఫరెన్స్
- సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం
- మృతుల కుటుంబాలకు 25లక్షల పరిహారం ప్రకటన
- ప్రమాదంపై విచారణకు ముగ్గురు సభ్యులతో కమిటీ
- 78 గంటల్లో నివేదిక ఇవ్వాలని సిఎం ఆదేశం



మిగతాది 2లో

## సింహాచలం ఘటనపై పవన్ తదితరుల విచారం

### ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్న లోకేశ్

సింహాచలంలో గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందినట్లు- తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చందనోత్సవ సమయాన ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

2లో



## మంత్రుల దిగ్భ్రాంతి

2లో

గోడకూలిన ప్రాంతంలో మంత్రుల పర్యవేక్షణ
సహాయక చర్యలు చేపట్టిన మంత్రులు అనిత, అనగాని

# తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా?

## కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్



- ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు కేసీఆర్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు.
- బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేసుకుంటే బస్సులు ఇవ్వాలని చెప్పాం.
- సభకు అవసరమైన వసతులుబాటు కల్పించాలని అధికారులను ఆదేశించాం.
- ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షం బలంగా ఉండాలి.
- ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంలో ఎక్కడా మంచి కనబడటం లేదా?
- ప్రభుత్వాన్ని భుజం తడుతూ వైఫల్యాలను ప్రశ్నించాలి.

02

## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు

02

## వైభవంగా దేవినేని కుమారుడి వివాహం



02

## నీట్ (యూజి) అడ్మిట్ కార్డులు విడుదల.




2లో..

## గ్రూప్-1 పరీక్షలు తెలుగులో రాసిన వారి వివరాలివ్వండి.. టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశం



2లో..

గ్రూప్-1 వ్యవహారంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనంలో విచారణ జరిగింది.

## టీజీపీఎస్సీ గ్రూప్-1 అంశం.. సింగిల్ బెంచ్ ఉత్తర్వుల రద్దుకు సీజే ధర్మాసనం 'నో'



2లో..

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది.

# సంపాదకీయం

## కశ్మీర్ విసురుతున్న సరికొత్త సవాళ్లు

రాజ్యాలు, ప్రభుత్వాలు అత్యంత బలంగా ఉన్నప్పుడు విముక్తి పోరాటాలైనా, విచ్ఛిన్నకర పోరాటాలైనా ఎంత సుదీర్ఘకాలం జరిగినా విజయవంతమయ్యే అవకాశాలు లేవని ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నుంచి ఎల్‌టీటీఈ వరకు అనేక సంస్థలు నిర్వహించిన సంఘర్షణలు రుజువు చేస్తున్నాయి. ప్రజాస్వామిక స్ఫూర్తితో పాటు ప్రజాచైతన్యం వెల్లువలా లేనంతవరకూ, శక్తియుక్తులపై సరైన అవగాహన లేనంతవరకూ నెత్తురు టేరులు పారడం తప్ప వేరే ప్రయోజనం ఉండదు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న సంస్థలకు ఎంత పొరుగు దేశం నుంచి మద్దతు అందుతున్నా మొత్తం భారతదేశ ప్రజల ఆకాంక్షలను అధిగమించి విజయం సాధించడం ఏనాడూ సాధ్యం కాదని ఇప్పటికే తేలిపోయింది. అయినా పహల్గామ్ ఘటనలో అమాయకులైన పర్యాటకుల్ని పొట్టనపెట్టుకోవడం ఉగ్రవాదులకే కాదు, వారిని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు కూడా స్వయంఘాతుక చర్యగా మారిందనడంలో సందేహం లేదు. 'సర్జికల్ దాడుల తర్వాత మోదీ ప్రభుత్వం సీమాంతర ఉగ్రవాదాన్ని దాదాపు అరికట్టింది..' అని హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించారు. ఈ ఏడాది ఏప్రిల్ 6%-%8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో విస్తృతంగా పర్యటించిన అమిత్ షా సరిహద్దుల్లో భద్రతా చర్యలను సమీక్షించారు. అన్ని భద్రతా ఏజెన్సీలు కలిసికట్టుగా సమన్వయంతో జమ్ము కశ్మీర్‌లో శాంతి భగ్నం కాకుండా చూడాలని కోరారు. వాస్తవాధీన రేఖ వద్ద అధునాతన ఎలెక్ట్రానిక్ నిఘా వ్యవస్థల్ని ప్రవేశపెట్టే విషయం కూడా ఆయన చర్చించారు. జమ్ముకశ్మీర్‌లో అమిత్ షా పర్యటించి వచ్చి రెండు వారాలు కాకముందే ఉగ్రవాదులు పహల్గామ్‌లో పెద్ద ఎత్తున పర్యాటకుల్ని కాల్చి చంపారు. 20 నిమిషాల పాటు పర్యాటకుల్ని కాల్చి చంపుతున్నప్పుడు రాష్ట్ర పోలీసుల కానీ, సీఆర్‌పీఎఫ్ కానీ ఒక్కరు కూడా దరిదాపుల్లో లేరు రా, సైన్యం, ఐబీ, బీఎస్‌ఎఫ్, పోలీసు లేదా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఏమి చేస్తున్నాయి? ఈ సంఘటన తర్వాత దేశ ప్రజల రక్తం మరిగిపోయినట్లు దేశ వ్యాప్తంగా వెల్లువలా వచ్చిన ప్రతిస్పందనలు స్పష్టమవుతున్నాయి.

కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైంది. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ 11 సంవత్సరాల్లో అడపాదడపా ఉగ్రవాద ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ని

## ఉరవకొండ పట్టటానికి విశేష సేవలు అందిస్తున్న ఎస్ఐ పాలేగార్ జనార్ధన్ నాయుడు కు జన్మదిన శభాకాంక్షలు



**జనసముద్రం న్యూస్, ఉరవకొండ, ఏప్రిల్ 30:**

ఉరవకొండ పట్టణంలో బాధ్యతలు చేపట్టిన తర్వాత పట్టణం లో ఉద్రిక్తతలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి అని స్థానిక యువత కొనియాడారు, రేపు పుట్టినరోజు జరుపుకంటున్న జనార్ధన్ నాయుడు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పోలీసుశాఖ కు మరింత వన్నె తెస్తారని స్థానిక యువత ఆశాభావం వ్యక్తం చేశారు

## గ్రూప్-1 పరీక్షలు తెలుగులో రాసిన వారి వివరాలివ్వండి.. టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం సైతం బుధవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ.. వరుస హాల్‌టికెట్ల వారికి ఒకే మార్కులు వచ్చాయని, నిర్దేశించిన సమయానికి ప్రొవిజనల్ మార్కుల జాబితా ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. 20 రోజుల తర్వాత తుది మార్కులు వెల్లడించారని, ఆ 20 రోజుల్లో అవకతవకలు జరిగాయనే అనుమానంగా ఉందన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం.. మూల్యాంకన ప్రక్రియ గురించి టీజీపీఎస్సీని వివరాలు అడిగి తెలుసుకుంది. తెలుగులో రాసిన అభ్యర్థులకు ఎలా మార్కులు వేశారని ప్రశ్నించింది. "తెలుగులో రాస్తే తక్కువ మార్కులేశారన్న ఆందోళన ఉంది. జవాబులకు సంబంధించి ఏదైనా కీ పేపర్ ఉంటుందా? తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల కీ ఇచ్చారా?' అంటూ టీజీపీఎస్సీకి ప్రశ్నలు సంధించింది. కాగా.. కమిషన్ స్పందిస్తూ ఎవాల్యుయేటర్లకు ఎలాంటి కీ ఇవ్వలేదని తెలిపింది. రాతపూర్వక పరీక్ష కావడంతో కీ ఇవ్వడం కుదరదని, జవాబు పత్రాలు దిద్దిన వారు ఆయా సబ్జెక్టుల్లో నిపుణులని కోర్టుకు వివరణ ఇచ్చింది.

అయితే, తెలుగులో ఎంతమంది రాశారో, ఎంత మంది ఎంపికయ్యారో వారి వివరాలు ఇవ్వాలని టీజీపీఎస్సీని కోర్టు ఆదేశించింది. ఈ పరీక్షతోపాటు గత గ్రూప్-1 అభ్యర్థుల సమాచారం కూడా ఇస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. చాలా ఏళ్లుగా నిరుద్యోగులు గ్రూప్ - 1 కోసం ఎదురుచూస్తున్నారని, ఆలస్యం లేకుండా విచారణ ముగించాల్సి ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## టీజీపీఎస్సీ గ్రూప్-1 అంశం.. సింగిల్ బెంచ్ ఉత్తర్వుల రద్దుకు సీజే ధర్మాసనం 'నో'

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును

## తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా?

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఇటీవల ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కోతుల గుంపునకు అప్పగించినట్లయిందంటూ సీఎం ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేత కుటుంబం తెలంగాణ మీద పడి దోచుకుందన్నారు. 'తెలంగాణ ఆగమైంది.. కాంగ్రెస్ విలన్' అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం తీవ్రంగా మండిపడ్డారు. మరో పదేళ్లు దోచుకోవడం ఆగిందని తెలంగాణ ఆగమైందా? తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం, రైతు రుణమాఫీ, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రైతుబంధుపై చర్చిద్దామా? అంటూ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు కేసీఆర్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు.

### ప్రభుత్వ నిర్ణయాల్లో ఎక్కడా మంచి కనబడట్లేదా?

"బీఆర్‌ఎస్ సభ ఏర్పాటు చేసుకుంటే బస్సులు ఇవ్వాలని చెప్పాం. సభకు అవసరమైన వసతులు బాటుకల్పించాలని అధికారులను ఆదేశించాం. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షం బలంగా ఉండాలి. బీఆర్‌ఎస్ సభకు మేం సంపూర్ణంగా సహకరించింది నిజం కాదా? ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంలో ఎక్కడా మంచి కనబడటం లేదా? ప్రభుత్వాన్ని భుజం తడుతూ వైఫల్యాలను ప్రశ్నించాలి. మా వైఫల్యాలపై ఎండగట్టాలి.. కానీ, ప్రతిపక్ష నేత ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా ప్రభుత్వ వసతులు అనుభవిస్తున్నారు. 16 నెలలుగా జీత భత్యాలు తీసుకొని ఫాంహౌస్‌లోనే ఎందుకు ఉంటున్నారు?

### ఇవేవీ కనబడటం లేదా?

అసెంబ్లీకి రాను.. మా పిల్లల్ని పంపామని చెబుతున్నారు. పిల్లలను సభకు పంపితే మీరెందుకు ప్రతిపక్ష నేతగా ఉన్నారు? సభకు రాని ప్రతిపక్ష నేతకు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు ఉందా? ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లడంలేదు. అధికారం ఉంటే చెలాయిస్తాం. లేకపోతే ఫాం హౌస్‌లో ఉంటామంటున్నారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు చెబుతున్నారు. మీరు హయాంలోని పథకాలు ఏం ఆగిపోయాయి? రైతుబంధు ఆగిందా?, షాదీముబారక్, కల్యాణలక్ష్మీ, ఫీజురియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ ఆగాయా? రాష్ట్రంలో ప్రజా పాలన ఎక్కడైనా ఆగిందా? మేం సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఇళ్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. ప్రైవేటులో లక్ష ఉద్యోగాలు కల్పించాం. హైదరాబాద్‌ను విస్తరించేందుకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. ఇవేమీ మీకు కనడటంలేదా?. కడుపు నిండా విషం నింపుకొని విద్వేషపూరిత ప్రసంగంతో ప్రజల మధ్య చిచ్చుపెట్టాలనే ప్రయత్నం మంచిదికాదు" అన్నారు.

## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

మొదటిపేజీ తరువాయి

కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

## వైభవంగా దేవినేని కుమారుడి వివాహం



మొదటిపేజీ తరువాయి

వధూవరులను ఆశీర్వదించిన రేవంత్

తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు- తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.

## సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడి పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడినట్లు చెప్పారు. గాయపడిన వారికి చికిత్స అందించాలని ఆదేశించామన్నారు. సహాయకచర్యలపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కేజీహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మరోవైపు సింహాచలం ఘటన పై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. సింహాచలం ఘటనపై ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డీజీపీ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన తీరు, బాధితులకు అందుతున్న సాయంపై అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ-లో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ వెంకటేశ్వరరావును సభ్యులుగా చేర్చారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక అందజేయాలని కమిటీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## సింహాచలం ఘటనపై పవన్ తదితరుల విచారం

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు 'ఎక్స్'లో జనసేన పార్టీ పోస్ట్ చేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించానని పవన్ పేర్కొన్నారు. సింహాచలం ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి నారా లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పోలీసులు, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని వివరించారు. సింహాచలం దుర్ఘటనపై భాజపా ఏపీ రాష్ట్ర
అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో ఉన్న ఏడుగురు మృతిచెందడం బాధాకరమన్నారు. చందనోత్సవ సమయాన ఘటన జరగడం దురదృష్టకరమంటూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సింహాచలం ప్రమాదంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి, ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి

సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని
కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

## నీట్ (యూజీ) అడ్మిట్ కార్డులు విడుదల.

మొదటిపేజీ తరువాయి




మే 4న దేశ వ్యాప్తంగా జరగనున్న నీట్ (యూజీ) పరీక్షకు ఎన్‌టీఏ ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు జారీ చేసిన అధికారులు.. తాజాగా అడ్మిట్ కార్డుల్ని డౌన్‌లోడ్‌కు అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి అడ్మిట్ కార్డుల్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 4న దేశ వ్యాప్తంగా వివిధ పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ పరీక్ష జరగనున్న విషయం తెలిసిందే.

నీట్ అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే విద్యార్థులు 011-40759000/011-69227700 నంబర్లకు లేదా neetug2025@nta.ac.inకు ఈ మెయిల్ చేయడం ద్వారా సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కోరం కనకయ్య, మల్లి బాబు యాదవ్

**కామేపల్లి జనసముద్రం ఏప్రిల్ :30**
మండలంలోని పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని రమేష్ కుమారుడు డా. మద్దినేని పవన్ కృష్ణ గత సంవత్సరం ఇదే రోజున రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారికి స్మృతిగా బుధవారం జరిగిన సంవత్సరం కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పవన్ కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మరియు గరిడేపల్లి గ్రామానికి చెందిన బట్టు శ్రీను ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈరోజు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని



వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో ప్రాణాలు కోల్పోయి ఆ కుటుంబాలకు తీరని లోటు మిగిల్చారని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ పతే మహమ్మద్,గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్యం జన్నారపు లింగయ్య, నల్లపునేని వినోద రావు యలమద్ది నరసింహారావు వల్లం కొండ బ్రహ్మం, మాగం వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి రాంబాబు మాలోత్ బావ్ సింగ్, గుజ్జర్లపూడి రాంబాబు, అంబడిపూడి వెంకటేశ్వర్లు పాటి చిన్న లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు, దొడ్డ వేణు, వెంకటేశ్వర్లు, అనురాధ, నరసింహారావు అప్పయ్య ఉపేందర్, బట్టు నాను బట్టు రమేష్, తుమ్మ భాస్కర్, గోపి రాణి రాజేష్ రాము తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

# ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో పేలుడు ఘటనలో ముగ్గురు మృతి



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.30)**
జనసముద్రం న్యూస్ మోటకొండూర్ మండలం ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో పేలుడు ఘటనలో ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతుల వివరాలు:(1).గుమ్మగు%శీ%ట్ల సందీప్ మోటకొండూరు మండలం గ్రామం కాటేపల్లి,(2).చెందోజు దేవి చరణ్ మండలం.గ్రామం మోటకొండూర్,(3).కల్వల నరేష్ మండలం.గ్రామం ఆత్మకూర్ ( ఎం ) ప్రాణాలు కోల్పోవడంతో మృతుల గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతుల కుటుంబీకులు కన్నీరు మున్నీరవుతున్నారు.మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.30)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ రహదారి పై దేవి ఫిల్లింగ్ పెట్రోలియం స్టేషన్ యజమాని శంకర్ జి వారి పిలుపు మేరకై నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ను టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాల్ యాదవ్,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ కౌన్సిలర్లు కడపోల్ల మల్లేష్,రవీందర్,ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,మల్లేష్ యాదవ్,డిసిసి ఆంజనేయులు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,కోరుబోతు నాగరాజు,కేశవపట్నం ఆంజనేయులు పంతులు,మైనార్టీ నాయకులు ఖయ్యూం,బొక్క సత్తిరెడ్డి,కావాడి వామన్ రెడ్డి,రాములు నాయక్,డాక్టర్ పురుషోత్తం నాయక్,శంకర్ జి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో 100% ఫలితాలతో శ్రీ కోమల ప్రభంజనం.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 30 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



గత 14 సం. లుగా 10 వ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత తో జైత్రయాత్ర చేస్తూ ముందుకు వెళ్తున్న శ్రీ కోమల హై స్కూల్ ఈ రోజు వచ్చిన ఫలితాలలో అత్యధికం గా టీ.రామ్ విశాల్ 510 మార్కులు సాధించటం జరిగింది. అతి తక్కువ ఫీస్ తో ఉత్తమ విద్యను అందిస్తున్న ఘనత శ్రీ కోమల హై స్కూల్ కె సాధ్యం. ఈ విజయం లో సహకరించిన మా ఉపాధ్యాయులకు విద్యార్థులకు,తల్లితండ్రులకు ధన్యవాదములు. తెలియజేస్తున్నట్లు భద్రాచలంకోమల హైస్కూల్ డైరెక్టర్ పలివెల రవి కుమార్ తెలిపారు.

# కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ప్రారంభం**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ ఏప్రిల్ 30**





సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటోషాప్ స్కిల్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి సాయంత్రం 25 మంది విద్యార్థులకు థియరీతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలని అన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కేజీబీవీ కోఆర్డినేటర్ కృపారాణి, సంతోష్ పాల్గొన్నారు.

# అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- బలవంతపు పరీక్షలు మరియు ఫీజు వసూలు విరమించుకోవాలి
- విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరి విడనాడి విద్యార్థులకు న్యాయం చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.30)**
జనసముద్రం న్యూస్ మేడిపల్లి మండలం పర్వతాపూర్ శివారు ప్రాంతంలో ఉన్న అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ ఎంబీఏ,ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పదిరోజులుగా విశ్వవిద్యాలయం మధ్యంతరంగా తీసుకొచ్చిన పరీక్ష షెడ్యూల్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని,ఆందోళన నిర్వహిస్తున్నారు.విద్యార్థుల ఆందోళనకు మద్దతుతెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ అరోరా విశ్వవిద్యాలయంలో 2023 వ సంవత్సరం ఎంబీఏ,ఎంసీఏ విద్యార్థులు దాదాపు 240 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది.అడ్మిషన్ తీసుకునే ముందు కేవలం కోర్స్ కి సంబంధించిన పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం.ఇతర ఎటువంటి పరీక్షలు కానీ ఫీజులు కానీ ఉండవు అని విశ్వవిద్యాలయ యాజమాన్యం తెలియజేయడం జరిగింది.కానీ ఇంకో 4 నెలల వ్యవధిలో కోర్స్ పూర్తి కావస్తున్న తరుణంలో అర్ధాంతరంగా ఇతర పరీక్షలు రాయాలని,విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.మేము విధించిన పరీక్షలు రాయకపోతే మిమ్మల్ని ఫెయిల్ చేస్తామని విశ్వవిద్యాలయ యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఈ విషయంలో విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరికి పోకుండా విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తెసుకోవాలని,అడ్మిషన్ తీసుకునే ముందు మీరు చెప్పిన మాట ప్రకారం పరీక్షలు నిర్వహించి,విద్యార్థులు విలువైన భవిష్యత్తు కాపాడాలని,వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.లేని యెడల విద్యార్థులను న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటూ పోరాటాలు కొనసాగిస్తామని తెలియాజేయడం జరిగింది.ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు ఆదిత్య, జెక్క సాయి, ఆకాష్, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా గీతాంజలి విద్యార్థిని విద్యార్థుల ప్రభంజనం..





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 30**
మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. ఎస్ ఎస్ రెండవ బ్యాచ్ తోనే ఈరోజు వెలబడిన పదవ తరగతి ఫలితాల్లో గీతాంజలి విద్యార్థిని విద్యార్థులు చరిత్ర సృష్టించారు.జిల్లాలో అత్యధికమైన మార్కులతో నెంబర్ వన్ స్థాయిలో నిలిచారు.600 మార్కులకు గాను 550 పైగా 8 మంది మరియు530 పైగా 6 గురు మరియు 500 పైగా 10 మంది సాధించారు.వీరిలో కే.ఇందు 584/600(2510105352) ఎస్ తన్వై శ్రీ సాయి 573/600 (2510105414). పి శ్రీ వెన్నెల - 563/600(2510105334) ఎన్ వాచల్య శ్రీలక్ష్మి 562/600(2510105482) మార్కులతో ముందంజలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె . రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మరియు తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎంఎన్ రావు , వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక శేఖర్ టీచర్స్ మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.30)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని మక్తఅనంతరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ధర్నాబోయిన రాములు కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ వివాహ వేడుకల్లో మాజీ ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్,పిట్టల అశోక్,పసలాది శ్రీనివాస్,అంజి రెడ్డి,జక్కి నగేష్,బద్ధం శేఖర్ రెడ్డి,వెంకట్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొమరం కనకయ్య గారు చొరవతో తొలగిన కరెంటు ఇబ్బందులు...



**కామేపల్లి జనసముద్రం ఏప్రిల్ 30:**
మండలంలోనిసాతానిగూడెంలోగ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కు కరెంట్ కష్టాలు తీరాయి. ఎక్కువ లోడు కారణంగా కామేపల్లిమండలంలోని సాతానిగూడెంలో నిత్యం కరెంట్ కోతలు ఏర్పడుతుండగా.. విషయాన్ని స్థానికులు కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే కొమరం కనకయ్య గారు దృష్టికి తీసుకె ళ్లారు. వెంటనే స్పందించి ఆయన.. అదనంగా గ్రామంలో మరో ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.వెంటనే స్పందించిన అధికారులు సాతానిగూడెంలో అదనంగా ట్రాన్స్ఫార్మర్ని ఏర్పాటు చేశారు. దీంతో ఆ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కరెంటు కష్టాలు తీరాయి. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోరిన వెంటనే అధికారులతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కొమరం కనకయ్య గారుకి డబుల్ బెడ్ రూమ్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యలమద్ది నరసింహారావు, కేసర నరసింహారెడ్డి మామిడాల వెంకయ్య, సంద్ర వెంకటేశ్వర్లు, సత్తి చిన్న వీరబాబు, బాదావత్ బాబు. మావిడా విజయకుమార్, మోహన్ రావు, వెంకట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అనాధాశ్రమం సందర్శన..





**జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఏప్రిల్ 30**
జమ్మికుంట స్పందన అనాథ ఆశ్రమం లో తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిర్వహిస్తున్న మానసిక దివ్యాంగులు మరియు అనాధ పిల్లల ఆశ్రమాన్ని మండల లీగల్ ఎయిడ్ ప్యానల్ అడ్వకేట్ అప్పని రాజు సందర్శించారు. రాజు మాట్లాడుతూ సంబంధిత ప్రత్యేక అవసరాలు కలిగి ఉన్న పిల్లలకు ఏదైనా సంఘటన జరిగిన పిల్లలకు మానసికంగా శారీరకంగా వేధించిన చట్టపరమైన చర్యలు తప్పవు అని పేర్కొన్నారు .అదేవిదంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ పిల్లలకు అన్నివిధాలా సంవృధిగా సమయానికి పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించడం జరుగుతుంది .నెల నెల హెల్త్ చెకప్ మరియు అన్ని విధాలా పిల్లలకు ఎలాంటి లోటు రాకుంట చూసుకుంటా అని మాట్లాడడం జరిగింది. కార్యక్రమం లో పారా లీగల్ వాలెంటీర్స్ చల్లూరి రాజు,మనోహర్ సంస్థ నిర్వాహకులు వీరయ్య ,సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన ఎస్టిపిపి అధికారిని సన్మానించిన ఎస్టిపిపి అధికారులు

**జన సముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 30:**
మంచిర్యాల జిల్లా జైపూర్ లో గల సింగరేణి సంస్థలో గత 36 సంవత్సరాలుగా వివిధ ఏరియాల్లో, వివిధ హోదాలలో పనిచేసి,బుధవారం పదవి విరమణ పొందుతున్న ఏజీఎం (సివిల్) కె.ఎస్.ఎన్. ప్రసాద్ ని అధికారులు, ఉద్యోగులు ఎస్.టి.పి.పి లోని పరిపాలనా భవనంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈడి ఎస్టిపిపీ సిహెచ్ చిరంజీవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ, కె.ఎస్.ఎన్. ప్రసాద్ ఎస్ టి పి పి సంస్థకి చేసిన సేవలను కొనియాడారు. ప్రసాద్ శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో ఉండాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ ప్రసాద్ నల్గొండ జిల్లా వాస్తవ్యులని, మన సింగరేణిలో 1987 లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా ఉద్యోగం పొంది,



అంచలంచేలుగా ఎదుగుతూ ఏజీఎం (సివిల్) గా ఉద్యోగ ఉన్నతి సాధించారన్నారు. బెల్లంపల్లి రీజియన్ కి మొదటి క్వాలిటీ ఇంజనీర్ గా నియమితులయ్యారని, సివిల్ డిపార్ట్మెంట్లో చాలా నిర్మాణాత్మక పనులను చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సాంకేతిక ముసాయిదాలను, సర్క్యులర్లను తయారు చేశారని తెలిపారు. సివిల్ పనులకు సంబంధించి జీఎస్టీ టాక్స్ ఇంప్లిమెంట్ చేయడంలో, సివిల్ కార్మికులకు బోనస్ ఇప్పించడంలో ప్రసాద్ కృషి అభినందనీయం అన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఆర్వో వాటర్ ప్లాంట్స్ ను ప్రవేశ పెట్టడంలో ప్రసాద్ కీలకపాత్ర పోషించారు. ప్రసాద్ పనిచేసిన ప్రతిచోట నిజాయితీగా, అంకిత భావం, సంస్థకు అవసరమైన విధంగా చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం ) జే ఎన్ సింగ్ , ఏజిఎం (సివిల్) కే. ఎస్. ఎన్. ప్రసాద్ , ఏజిఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ , సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ , డీజీఎం(సివిల్) అజాజుల్ల ఖాన్, 800 మెగావాటు కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎం.వి. వేణుగోపాలరావు , డీజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ చాటిన ప్రెసిడెన్సీ స్కూల్స్ విద్యార్థులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.30)**
జనసముద్రం న్యూస్ భువనగిరి:-పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రెసిడెన్సీ స్కూల్స్ భువనగిరి లో విద్యార్థులు వంద శాతము ఫలితాలతో జిల్లా స్థాయిలో ప్రభంజనం సృష్టించింది.జిల్లాలో సెకండ్ ర్యాంక్ తో సరాబు.సాయి నీరజ్ 577/600 పొందారు.28 విద్యార్థులు 500 మార్కులపైన 569, 565, 555, 554, 549, 547, 546, 541, 540, 536, 532, 527, 526, 524, 524, 523, 523, 521, 520, 519, 516 ,516, 516, 515, 510, 506, 500 సాధించి భువనగిరి పట్టణంలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఏకైక విద్యాసంస్థ ప్రెసిడెన్సీ స్కూల్స్,అలాగే అన్ని సబ్జక్ట్స్ లో 94 , A 1 గ్రేడ్స్ సాధించి విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులందరికి ప్రెసిడెన్సీ స్కూల్స్ ఛైర్పర్సన్ తీగల జయలక్ష్మి అభినందనలు తెలియచేసారు.ఈ సందర్భంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రెసిడెన్సీ స్కూల్స్ వారి విద్యావిధానంతోనే వారి విజయం సాధ్యమైనదని అందుకు వారు ప్రెసిడెన్సీ స్కూల్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియచేసారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



**జనసముద్రం వెంకటాపురం ఏప్రిల్ 30:**
వెంకటాపురం పోలీసు స్టేషన్ పరిధిలో నలుగురు వ్యక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సాయంతో కనుగొని బుధవారం బాధితులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వెంకటాపురానికి చెందిన నాగమణి,సతీష్, శశి కుమార్, ముకుందరావు సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. దాంతో వెంకటాపురం పోలీసులకు ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేశారు. సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా.. చోరీకి గురైనా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరుచాలని సూచించారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు




**జన సముద్రం న్యూస్ భీమారం ఏప్రిల్ 30:**
తెలంగాణ గ్రామీణ బ్యాంక్ భీమారం శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం రోజున భీమారంలో అవగాహన సదస్సు నిర్వహించారు, ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ లింగంపల్లి ప్రేమ్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని, బ్యాంకులు ప్రజల సంక్షేమం కోసం ఇన్సూరెన్స్ పథకాలను కల్పిస్తున్నట్టు 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు వయసులోపు వాళ్లు అటల్ పెన్షన్ యోజన పథకంలో చేరి 60 సంవత్సరాల తర్వాత పెన్షన్ పొందడానికి అర్హులని, 18 సంవత్సరాలు వయసు నుండి 50 సంవత్సరాలు వయసు వాళ్ళు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకంలో చేరి రెండు లక్షల సాధారణ భీమా పొందవచ్చునని, 18 సంవత్సరాల వయసు నుండి 70 సంవత్సరాలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరవచ్చునని ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సతీష్, ప్రజలు పాల్గొన్నారు

# దెందుకూరు హైస్కూల్లో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 42 మంది విద్యార్థులకు 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రిల్ 30**
ఈ పాఠశాలందు మొత్తం 42మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. ఇంగ్లీష్ మీడియం లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు. ఇంగ్లీష్ మీడియాలో మొత్తం 27 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా, అందరూ పాసయ్యారు తెలుగు మీడియంలో మొత్తం 15 మంది పరీక్షలు వ్రాయగా వీరిలో 13 మంది పాసయ్యారు.ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని లిదోర్నాల భవితలికు 600 మార్కులకు గాను 538 సాధించి పాఠశాలలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచారు. అదేవిధంగా వడిత్య భార్గవి 600 మార్కులకు గాను 535 సాధించి పాఠశాలలో ద్వితీయ స్థానం నిలిచింది. పగిడిపల్లి హారిక 600 మార్కులకు గాను 524 మార్కులు సాధించి పాఠశాలలో తృతీయ స్థానం నిలిచింది నాలుగవ స్థానం దొంగర యశ్వంత్ కుమార్ 600,మార్కులకు గాను 517 మార్కులు సాధించాడు.ఇంతటి ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులను,




విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంకాయలపాటి వెంకటేశ్వర వారిని అభినందించారు

## జైపూర్ ఎస్టిపిపి లో ఇండోర్ షటిల్ కోర్టు నిర్మాణానికి భూమి పూజ

- **భూమి పూజ నిర్వహించిన ఎస్టిపిపి ఈడి చెన్నకేశవుల చిరంజీవి**

**జన సముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్30:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉద్యోగుల సౌకర్యార్థం ఇండోర్ షటిల్ కోర్ట్ నిర్మాణానికి ఈడి ఎస్టిపిపి సిహెచ్. చిరంజీవి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ ఇండోర్ షటిల్ కోర్ట్ నిర్మాణం కోసం ఎస్టిపిపి లోని స్విమ్మింగ్ పూల్ పక్కన గల స్థలాన్ని ఎంచుకున్నారు.మొదట ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి పూజ కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భూమిలో కొంత మట్టినితవ్వి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, మన ఎస్టిపిపి లో ఉద్యోగుల ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ ఇండోర్ షటిల్ కోర్ట్ నిర్మాణానికి భూమి పూజ చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం )



జే ఎన్ సింగ్ , ఏజిఎం (సివిల్) కే. ఎస్. ఎన్. ప్రసాద్ , ఏజిఎం (ఫైనాన్స్) మురళీధర్ , ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, పవర్ మెక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్ , డీజీఎం(సివిల్) అజాజుల్ల ఖాన్ , 800 మెగావాటు కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎం.వి. వేణుగోపాలరావు, డీజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం , డీజిఎం(సోలార్) ఎస్. శ్రీనివాస్ , డీజిఎం(ఎష్టిడి) పి. మహేందర్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా బసవేశ్వర 894వ జయంతి వేడుకలు హన్మకొండ జిల్లా జంగమ సమాజం

- **శ్రీ భక్త మార్కండేయ స్వామి శివాలయం హసన్పర్తిలో మహాత్మ బసవేశ్వర మహారాజ్ జయంతి ఉత్సవాలు**



**జనసముద్రం ఏప్రిల్ 30 ఎల్కతుర్తి మండలం**
శ్రీ విశ్వాసము నామ సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ బుధవారం మహాత్మ బసవేశ్వర జయంతి అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని బసవేశ్వర జయంతి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించుకుని బసవేశ్వరుని గురించి సభ సభ్యులకు వివరిస్తూ శ్రీ బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో కుల మత వర్గ చీలికల సమాజానికి పునరుజ్జీవనమిచ్చిన ఒక ప్రముఖ తత్వవేత్త మరియు సంఘ సంస్కర్త.బసవేశ్వరుడు తన వచనాల ద్వారా 12వ శతాబ్దంలోనే ప్రజలందరినీ కుల, మత వర్గాలకు అతీతంగా ఏకం చేసాడుబసవేశ్వరుని వచనాల్లో బసవేశ్వరుని తత్వాలు, ఆలోచనలు, మరియు బోధనలు ఉన్నాయి. బసవేశ్వరుడు తన వచనాల ద్వారా ప్రజలందరికీ అర్థమయ్యేలా బోధించాడు....బసవేశ్వరుడు మొత్తం 64 లక్షల వచనాలు కూర్చినట్లు ప్రతీతి ఉంది. బసవ వచనాల సంకలనం ఇప్పుడు కన్నడ, తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, సంస్కృతం, ఇంగ్లీష్, ఉర్దూ, పంజాబీ, బెంగాలీ భాషల్లో అందుబాటులో ఉంది బసవేశ్వరుని వచనాలు తెలుగు సాహిత్యంలో కూడా ఒక ముఖ్యమైన భాగం బసవ పురాణం, బసవేశ్వరుని జీవితగాథను తెలుగులో వివరించిన మొదటి ప్రసిద్ధ గ్రంథం బసవేశ్వరుని వచనాల ద్వారా, మనం అతని తత్వాలను, ఆలోచనలను మరియు బోధనలను తెలుసుకోవచ్చు, మరియు సమాజంలో ఒక మంచి మార్పు తీసుకురావడానికి సహాయపడవచ్చు అని కుల మత లింగ వివక్ష లేకుండా అందరికీ శివదీక్ష శ్రీకారం చేసి నడియాడే శివుడే శివ లింగదీక్షాపరుడని తెలియజేసిన గొప్ప మహాత్ముడు శ్రీ బసవేశ్వర మహారాజ్ వారనీ వారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని హనుమకొండ జిల్లా జంగమ సమాజం ప్రచార కార్యదర్శి ప్రధానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్త, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ప్రధాన కార్యదర్శి కొలనుపాక గణేష్, ప్రచార కార్యదర్శి సిద్ధాంతి మఠం సదానిరంజన్, ఉపాధ్యక్షులు మఠం రాజేష్,ఉపాధ్యక్షులు కేసరి వీరన్న, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఆలయ అర్చకులు గురుమూర్తి భద్రదేవ్,ఎం సదాశివుడు, విజయ్, సిద్ధాంతిమఠం చరణ్, మహిళామణులు మఠం గిరిజ, రజినీ, పావని, కాత్యాయని,శ్యామలాంబ, ఉమా సంఘం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటిన సిబిఈ విద్యార్థులు



- **పదిలో 100 శాతం ఉత్తీర్ణత**
- **విద్యార్థులను అధ్యాపకులను అభినందించిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**
తేదీ:36:30.04 2025 రోజున బోర్డ్ అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం అలుగునూర్, కరీంనగర్ విద్యార్థులు అత్యధిక మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. 600 ల మార్కులకు గాను యు.గాయత్రి 584 మార్కులు సాధించారు. బి. మణిదీప్, 583 మార్కులు, యం.సారిక, 582 మార్కులు, యం.అక్షర, 579 మార్కులు, బి.అర్జున్, 576 మార్కులను సాధించారు. మరియు గణితములో 100 మార్కులకు 4గురు విద్యార్థులు 100 మార్కులు సాధించారు. మరియు హిందీలో 100 మార్కులకు గాను 100 మార్కులు బి.మణిదీప్ అనే విద్యార్థి సాధించాడు. ఈ సందర్భముగా ప్రధానాచార్యులు కె.శ్రీనివాస్ రెడ్డి అధ్యాపక బృందంను, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.30)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో ఫేమస్ ఫంక్షన్ హాల్ లో మండల పరిధిలోని ఎర్రబెట్టి తండా మాజీ ఉపసర్పంచ్ బాలోతు నరేందర్ నాయక్ అన్న కూతురు లాస్య - శ్రీధర్ నాయక్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్.ఈ వివాహ వేడుకల్లో నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,జక్కి నగేష్,బద్ధం శేఖర్ రెడ్డి,చింతల రఘుపతి,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కొంతం భాస్కర్ గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,ఎలిమినేటి సుమన్ రెడ్డి,ఎలిమినేటి శంకర్ రెడ్డి,డబ్బుకారి రాజేశ్వర్,జక్కి నరసింహ,బుఖ్య మక్త,రవి,రవి నాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన విజ్ఞాన్ హై స్కూల్



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.30)**
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో విజ్ఞాన్ హై స్కూల్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల 2010లో స్థాపించి నాటినుండి నేటి వరకు క్రమశిక్షణ,విద్య బోధన చేస్తూ,తనదైన శైలిలో జిల్లాలో,రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తుందని తెలిపారు.బుధవారం రోజున వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించిన విజ్ఞాన్ స్కూల్స్ విద్యార్థి ఏం.అక్షయ 583/600 ప్రభంజనం సృష్టించినది తెలిపారు.పాఠశాలలో మొత్తం 66 మంది విద్యార్థులలో 550 పైగా మార్పు సాధించిన విద్యార్థులు 7గురు,500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 23,400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 58,మొత్తం విద్యార్థులు 66 అందులో ప్రథమ శ్రేణి లో ఉతీర్ణులైన వారు 64 మంది విద్యార్థులు.ప్రతి సంవత్సరంలాగే ఈ విద్యా సంవత్సరం మంచి ర్యాంకులను సాధించామని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా స్థాయి సాధించిన విద్యార్థులకు విజ్ఞాన్ హై స్కూల్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డి,కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి,మరియు ప్రిన్సిపల్ అపర్ణ స్వాతి,కలిసి విద్యార్థులకు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ పూల లక్ష్మీనరసయ్య కి ఘనంగా సన్మానం.

- హెడ్ కానిస్టేబుల్ సేవలు పోలీసు యంత్రాంగం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది.
- జిల్లా అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30**
రాయచోటి, ఏప్రిల్ 30: అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన టి. సుండుపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, 1639 పూల లక్ష్మీనరసయ్య గారికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి ఎస్పీ. ఇ.జి. అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి గారు. పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్, పూల లక్ష్మీనరసయ్య కి, శాలువ, పులమాల వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి మాట్లాడుతూ, హెడ్ కానిస్టేబుల్



లక్ష్మీనరసయ్య పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ సుమారు 38 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని అదనపు ఎస్పీ గారు కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్ లను అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ పూల లక్ష్మీనరసయ్య గారు మాట్లాడుతూ నన్ను ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలకడం, సత్కరించడం నా జీవితంలో ఎన్నటికీ మరచిపోనని జిల్లా అదనపు ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు.కడప జిల్లాలో కానిస్టేబుల్ గా ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనరసయ్య , ఉమ్మడి కడప అన్నమయ్య జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తించారు, వీరు జీఎస్ఈలు, 15 క్యాష్ రివార్డులు అందుకున్నారు. భార్య ప్రమీల గృహిణి కాగా, కుమారుడు సాఫ్ట్వేర్ ఇంజనీరుగా కొనసాగుతున్నాడు, ప్రస్తుతం టి.సుండుపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ నేడు హెడ్ కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ. యం. శ్రీనివాసులు, ఏఏఓ. జె.త్రినాధ సత్యం, ఆర్ఐలు వి.జె.రామక్రిష్ణ, యం.పెద్దయ్య, ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, హెూంగార్డులు, పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల పట్టణంలో ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయలు పుట్టినరోజు



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 30.**
పిడుగురాళ్ల పట్టణం అన్న క్యాంటీన్లో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గుదే సతీష్ మద్దాలి సుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వున్న0 నాగ మల్లికార్జునరావు భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టి, పార్లమెంట్ సభ్యుల లావు శ్రీకృష్ణదేవరాయలు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, మార్కెట్ చెన్నారావు, తురక వీరస్వామి, వడ్డవల్లి సాంబశివరావు, సయ్యద్అమీర్ అలీ, కామిశెట్టి రమేష్, సేగు రమేష్, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు, అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,

# దుగ్గిరెడ్డి వారి వివాహ వేడుకలు శ్రీమతి మండిపల్లి హరితమ్మ , మండిపల్లి రాహుల్ రెడ్డి



**గాలివీడు, సముద్రం న్యూస్ ఏప్రిల్ 30:-**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ గారు, సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి బుధవారంగాలివీడు మండలం, గాలివీడు టౌన్ నందలి శ్రీనాథ్ కళ్యాణమండపంలో జరిగిన సంజీవరెడ్డి, సుష్మల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.సాంప్రదాయబద్ధంగా వివాహం చేసుకొని ఒకటైన నూతన జంట నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని శ్రీమతి హరితమ్మ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పునఃప్రారంభ పనుల నిమిత్తం రాష్ట్రానికి ప్రధాని మోదీ..!

**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 30.**
– రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన– శాశ్వత హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాలకు శంకుస్థాపన చేయనున్న ప్రధాని – న్యాయమూర్తుల నివాస సముదాయానికి శంకుస్థాపన చేయనున్న ప్రధాని – ఎమ్మెల్యేలు, మంత్రులు గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్న ప్రధాని ,ఆలిండియా సర్వీసెస్ అధికారుల సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన – రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్దఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు – డీఆర్?డీఏ, డీపీఐఐటీ, ఎన్?హెచ్?ఏఐ, రైల్వేకు సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు– రూ.57, 962 కోట్లతో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ప్రధాని – నాగాయలంకలో దాదాపు రూ.1500 కోట్లతో మిసైల్ టెస్ట్ రేంజ్?కు ప్రధాని శంకుస్థాపన– విశాఖలో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ మాల్?కు శంకుస్థాపన చేయనున్న ప్రధాని,– రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజెక్టుకు శంకుస్థాపన,–మరో రూ.3,176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా వర్చువల్?గా శంకుస్థాపన,– రూ.3,680 కోట్ల విలువైన పలు నేషనల్ హైవే పనులను .ప్రారంభించనున్న ప్రధాని – రూ.254 కోట్లతో పూర్తిచేసిన ఖాజీపేట .విజయవాడ 3వ లైన్?ను ప్రారంభించనున్న ప్రధాని ,గుంటూరు–గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో బుగ్గనపల్లి, పాణ్యం లైన్లకు ప్రారంభోత్సవం

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిన్నెల్లి.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 30.**
మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం రెంటాల గ్రామానికి చెందిన పేరం శ్రీనివాస్ రెడ్డి కుమారుడు అశోక్ రెడ్డి వివాహం కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు.

# మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సుడిగాలి పర్యటన

- పలు వివాహాలు నూతన గృహప్రవేశ శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 30:-**
పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని బుక్కపట్నం గ్రామానికి చెందిన గొర్ల రమాదేవి,గొర్ల చెన్న కృష్ణ, పుత్రిక లక్ష్మి,ప్రవీణ్ కుమార్ ల వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె అనంతరం పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని వీరజన్నయ్యపల్లి గ్రామానికి చెందిన మోపురిహరి,మోపురి భవ్యల,నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి పల్లె,నూతన గృహప్రవేశంలో వేదమంత్రాలతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ని పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు



అందజేశారు. నూతన గృహప్రవేశానికి హాజరైన పలువురిని మాజీ మంత్రి పల్లె ఎంతో ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 30:**
మా ఐ కేర్ హాస్పిటల్ కడప వారి ఆధ్వర్యంలో బుధవారం ఒంటిమిట్ట శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి మనోహర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఏపీసీసీ చీఫ్ వై ఎస్ షర్మిలా రెడ్డి నీ పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గ మైన చర్య.

- ఏపీసీసీ అధికార ప్రతినిధి ఇందాదుల్లా ఖాన్



**కదిరి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 30:-**
ఏపీసీసీ చీఫ్ వై ఎస్ షర్మిలా రెడ్డి నీ పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గ మైన చర్య అని ఏపీ సి సి అధికార ప్రతినిధి ఇందాదుల్లా ఖాన్ పేర్కొన్నారు.దీన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది,ఇంటి నుండి పార్టీ కార్యాలయానికి కూడా వెళ్లకుండా పోలీసులు అడ్డు కోవడం ఇది అప్రజాస్వామికం,ప్రభుత్వ దుర్నీతికి నిదర్శనం అన్నారు.రాజధాని ప్రాంతం విజయవాడలోనే! ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం. ప్రభుత్వ అసమర్థతకు, పిరికితనానికి నిదర్శనం,గన్నవరంలోని తన నివాస గృహం నుండి విజయవాడలోని పార్టీ కార్యాలయా నికి వెళ్లడానికి ప్రభుత్వ అనుమతి,వీసా, పాస్పోర్ట్ తీసుకోవాలిన అన్నారు.మనం భారతదేశంలో ఉన్నామా? లేదా పాకిస్తాన్లో ఉన్నామా? జగన్ ప్రభుత్వాన్ని మించి నిర్బంధాల విధిస్తున్నారని ఎద్దేవా చేశారు.ఇలాగే ప్రవర్తిస్తే ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

# పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె

- అధైర్య పడకండి ఉండటం అన్ని విధాలుగా బాసట కల్పిస్తామని మాజీ మంత్రి పల్లె హామీ

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 30:-**
శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పరిధిలోని పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె పుట్టపర్తి రూరల్ మండలం వెంగళమ్మ చెరువు గ్రామంలో రమేష్ టీబీ వ్యాధి సోకి ఇంటికే పరిమితం అవడంతో వారి వద్దకు వెళ్లి రమేష్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి పల్లె,అనంతరం ఓడిసి మండలం బసం గారి పల్లి గ్రామంలో చల్ల శ్రీరాములు యాక్సిడెంట్ గురై నడవలేని స్థితిలో ఇంటి వద్ద గడ్డికే పరిమితమైన శ్రీరాముని పరామర్శించి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు.అదే గ్రామంలోని మనకు మనకు ముక్త వెంకటయ్య గుండెపోటుతో మృతి చెందాడు అన్న విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లి పార్టీ ఉదహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వెంకటయ్య కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రసాదించాలని వారి కుటుంబ సభ్యులకు



భవిష్యత్తులో ఎటువంటి అండదండలు కావలసిన ముందుండి ఆదుకుంటానని మాజీ మంత్రి పల్లె తెలియజేశారు. అదేవిధంగా ఓడిసి మండలంలోని బావాసుపల్లి, గ్రామానికి చెందిన గంగాధర్ గుండెపోటుతో మరణించాడు అన్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లి అక్కడికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గంగాద్రి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు మండల నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి.



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30**
లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ అనంతపురం గంగమ్మకు తిరుమల కొండ కుమారుడు తలనీలాలు ఇవ్వడం జరిగినది గంగమ్మ ఆలయ సన్నిధిలో గాలివీడు మండలం,సిసి పల్లె గ్రామం,కడపవాండ్ల పల్లెకు చెందిన తిరుమలకొండ శివ కుమారుడి కేశఖండన కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుమలకొండ బంధుమిత్రులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు


# మహమ్మద్ అలీ భౌతిక కాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30:-**
రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటిలోని అలీమాబాద్ స్ట్రీట్ కు చెందిన మొహమ్మద్ అలీ మృతి చెందడంతో ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జిపిగా ఆదినారాయణ

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 30:**
సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకి గవర్నమెంట్ లీడర్ గా జిపి గా ఒంటిమిట్టకు చెందిన సీనియర్ న్యాయవాది గాదె ఆదినారాయణరావును నియమించినందుకు అందుకు సహకరించిన మా ప్రియతమ నాయకులు , రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కళ్ళు గీత కార్మిక శాఖ రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య బుధవారంఒక ప్రకటనలో తెలియజేశారు. గడచిన పది సంవత్సరాలుగా న్యాయవాదిగా కొనసాగుతున్న ఆదినారాయణరావును



జిపిగా నియమించిన మండల తెలుగుదేశం పార్టీ తరపున ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి కి తెలియజేస్తున్నాను.

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన గంకల కవితా అప్పారావు యాదవ్

- శ్రీనివాస్ నగర్ లో గుడ్ మార్నింగ్ గంకల నిర్వహించిన గంకల
- 24/7 మంచినీటి పైప్ లైన్లు, సోలార్ విద్యుత్ దీపాలు మరమ్మతులు గుర్తించి అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన గంకల కవిత అప్పారావు యాదవ్
- రోజువారీ కొళాయిలు లీకేజీ సమస్య ను గుర్తించిన గంకల
- వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని గంకల హామీ



**జనసముద్రం న్యూస్, కప్పరాడ, జనసముద్రం న్యూస్,ఏప్రిల్30**
జీవీఎంసీ 48వ వార్డు కొండవాలు ప్రాంతం శ్రీనివాస్ నగర్ లో జీవీఎంసీ 48 వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ బుధవారం పర్యటన చేశారు. బుధవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం పట్ల వర్ష ప్రభావిత ప్రాంతాల్లో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం కురిసిన వర్షానికి కొండవాలు ప్రాంతాల్లో నష్టం వాటిల్లిందా అనే విషయంపై పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా పలుచోట్ల 24/7 మంచినీటి కోసం తవ్విన గుంతలు సరిగ్గా చెప్పలేదని గుర్తించారు.ఇందులో భాగంగా రోజువారీ కొళాయిలు లీకేజీ అవ్వడం,అదేవిధంగా శ్రీనివాస్ నగర్ లో సోలార్ విద్యుత్ దీపాలు పనిచేయడం లేదని విషయాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా తక్షణమే మంచినీటి విభాగం,ఎలక్ట్రికల్ విభాగం అధికారులతో ఈ సమస్యలపై ఫోన్ లో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని గంకల కవిత అప్పారావు యాదవ్ ఆదేశించారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ బుధవారం కురిసిన అకాల వర్షాలపై గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇందులో బాగాంగా అకాల వర్షానికి కొండ చరియలు ఏమైనా విరిగిపడ్డాయ అనేది గమనించడం జరిగిందని, అయితే ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగలేదని గుర్తించడం జరిగింది అన్నారు. ఈ పర్యటనలో భాగంగా 24/7 మంచినీటి పైప్ లైన్ తవ్వేసి వదిలేయడం గుర్తించామని,రోజువారీ కొళాయిలు లీకేజీ అవ్వడం, శ్రీనివాస్ నగర్ లో సోలార్ విద్యుత్ దీపాలు వెలగకపోవడం గుర్తించామని ఈ విషయంపై తక్షణమే అధికారులతో ఫోన్లో సంప్రదించి సమస్య పరిష్కారం చేయాలని కోరడమైనట్లు గంకల తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని,వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తక్షణమే తన సంప్రదించాలన్నారు. అకాల వర్షాలపై గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం నిర్వహించిన గంకల కవిత అప్పారావు యాదవ్ ను శ్రీనివాస్ నగర్ ప్రజలు అభినందించారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన టిడిపి నాయకులు మౌర్య రెడ్డి



**టి సుండుపల్లె, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30:-**
కీ"శే" మిన్నమరెడ్డి శివారెడ్డి గారి జ్ఞాపకార్థం టి సుండుపల్లె మండలంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం టిడిపి నాయకులు మౌర్య రెడ్డి ప్రారంభించారు. మౌర్యా రెడ్డి మాట్లాడుతూ యువత దురాలవాట్లకు లోను కాకుండా అందరూ ఈ విధంగా క్రీడల పట్ల ఆకర్షితుల అవ్వాలని తెలియజేశాడు క్రీడల వలన మానసిక ఉల్లాసం తో పాటు శరీర దారుఢ్యం కలుగుతుందని తెలియజేశాడుఈ సందర్భంగా టి.సుండుపల్లి గ్రామ ప్రజలు టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిరిగిరిపాడులో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరువర్గాలు ఘర్షణ



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30,శిరిగిరిపాడు**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడులో ఒకే సామాజిక వర్గంలోని ఇరువర్గాలు హైవేపై బుధవారం పరస్పరం కర్రలు, రాళ్ళతో దాడులకు దిగాయి. ఈ ఇరువర్గాల దాడి లో పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను మాచర్ల ఆసుపత్రికి తరలించటం జరిగింది. గ్రామంలో గల చర్చిలో ఫాదర్ నియామకం విషయంలో ఈ ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. దీంతో శిరిగిరిపాడులో ప్రస్తుతం పోలీస్ పహారా కొనసాగుతోంది.

## ఒంటిమిట్ట మండలాధ్యక్షురాలుగా నల్లగొండు లక్ష్మీదేవి

- స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేస్తాం-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి



**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 30:**
ఒంటిమిట్ట మండల పరిషత్ ఇంచార్జ్ అధ్యక్షురాలుగా నల్ల గొండు లక్ష్మీదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు మండల అధ్యక్షురాలుగా పనిచేస్తున్న అక్కి లక్ష్మీదేవి అనారోగ్య కారణాలతో మూడు నెలలు సెలవు వెళ్లారు కాగా ఇటీవలతెలుగుదేశం పార్టీ తరపునమండల ఉపాధ్యక్షురాలు గా ఎన్నికైన నల్లగొండు లక్ష్మీదేవి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఎంపిపి గా బాధ్యతలు చేపట్టిన నల్లగొండు లక్ష్మీదేవి ఆమె భర్త నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి లను శాలవాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట బద్దలు కొట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఓటమి పాలు చేస్తామన్నారు ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండు లక్ష్మీదేవి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల అభివృద్ధికి అకుంఠిత దీక్షతోకృషి చేస్తానన్నారు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇంకేసుల భాష పిడుగు సుబ్బారెడ్డి వినోద్ రెడ్డిఎన్వి రమణ వెంకటరమణ సుంకేసుల చౌడయ్య నాగార్జున తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రఘురామిరెడ్డి దత్తాత్రేయ దిలీప్ ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య గఫూరు తదితరులు పాల్గొన్నారు

# మహాభారత యజ్ఞంలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రామాపురం, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 30:-**
రామాపురం మండలం, రామాపురంలో ధర్మకర్త మద్దిరేవుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మహాభారతయజ్ఞంలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.మహాభారతం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. హాజరైన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మహాభారత యజ్ఞం నిర్వాహకులకు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎటువంటి నీటి సమస్య తలెత్తకుండా తగు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడు అని కనికరం లేకుండా కుట్ర పన్ని అన్యాయంగా తొలగించారు



- జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన యానిమేటర్

**ఓడీసీ,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 30:-**
శ్రీ సత్య సాయి జిల్లా కదిరి తాలుకా ఓబుల దేవర చెరువు మండలం ఓడిసి గ్రామం బీసీ కాలనీకి చెందిన షిరిడి సాయి గ్రామ సమైక్య సంఘం వివోఏ వికలాంగుడు అయినటువంటి కె.మల్లి రెడ్డిని అన్యాయంగా తొలగించారని బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడిసి గ్రామంలో బీసీ కాలనీలో ఉన్నటువంటి షిర్డీ సాయి సమైక్య సంఘమునకు వివోఏ గా దాదాపుగా 20 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నానని.వికలాంగుడు అని కూడా చూడకుండా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాకు తెలియకుండా ఏపిఎం.రవీంద్ర ఆయనకు అనుకూలంగా నేను లేకపోతే నా మీద కుట్ర పన్ని నన్ను అన్యాయంగా విధుల నుంచి తొలగించడంతో నేను నా భార్య పిల్లలు రోడ్డున పడ్డామని.ముఖ్యంగా వివో సమావేశం జరపకుండా నన్ను తొలగించడం చాలా హేయమైన చర్య అని.అదేవిధంగా గ్రామ సంఘం లీడర్లను తొలగించడం ఏపీఎం రాజకీయ నాయకులతో కలిసి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని.20 ఏళ్లుగా ఇదే నా జీవనోపాధి అని వీళ్ల స్వార్ధ రాజకీయాలతో నామీద కుట్రపని నన్ను తొలగించడం జరిగిందని. ఇంతకు మునుపే పలుమార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ లో కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించానని.కావున అధికారులు వికలాంగుడు అయినటువంటి నామీద దయవుంచి నన్ను యధావిధిగా విధులు నిర్వర్తించేలా చూడాలని ఇందులో భాగంగానే ఈ దినం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించానని ఆయన తెలిపారు.అనంతరం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు రామచంద్ర మున్నా మాట్లాడుతూ వికలాంగుడైనటువంటి వివోఏ మల్లి రెడ్డిని తొలగించడం చాలా హేయమైన చర్యఅని వెంటనే పై మల్లి రెడ్డిని విధుల్లోకి తీసుకునే విధంగా అధికారులు పిడితో మాట్లాడి వివో ఏ యధావిధిగా విధులు నిర్వర్తించేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా సంఘంలో ఉన్నటువంటి మహిళలసభ్యులు,వివో ఏలు కూడా ఇంతకు మునుపు ఉన్న వివోఏ మల్లి రెడ్డిని కొనసాగించేలా అధికారులు చొరవ చూపాలని మీకు నచ్చిన విధంగా రాజకీయాలు మార్చుకోండి గానీ వివో ఏలని మార్చవద్దని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు,మహిళా సంఘా ల సభ్యులు పాల్గొన్నారు.

## మే డే ను కార్మిక వాడలలో అరుణ పతాకాలు ఆవిష్కరించి ఘనంగా నిర్వహించండి : సీపిఐ పార్టీ



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, నర్సరావుపేట**
పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాలలో "మేడే" నాడు కార్మిక వాడలలో, పరిశ్రమల కేంద్రాలలో ఏఐటీయూసీ అరుణ పతాకాలు ఆవిష్కరించి "మే డే" ను ఘనంగా నిర్వహించాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. మంగళవారం నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అధ్యక్షత వహించగా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికుల శ్రమ శ్వేద బిందువుల నుండి సృష్టించబడు తున్న సంపద కార్మికులకి చెందాలని ఎనిమిది గంటల పని దినాల కోసం పోరాడి అసువులు బాసిన కార్మికుల కు ఘనంగా నివాళులర్పిస్తూ యా వత్తు కార్మిక వర్గానికి 8 గంటల పని దినాలు సాధించిన కార్మిక శ్రమశక్తి విజయోత్సవాలను మే ఒకటవ తేదీన ఘనంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకొనటం కార్మికుల హక్కు అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది సభ్యత్వం కలిగిన ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు వాడవాడలా అరుణ పతాకాలను ఆవిష్కరిస్తారని దానిలో భాగంగా మన జిల్లాలోని అన్ని పారిశ్రామిక, కార్మిక శ్రమశక్తి కేంద్రాలలో ఎర్ర జెండాలు ఆవిష్కరించాలని ఆయన కోరారు.సిపిఐ జాతీయ మహాసభలు ప్రకటించబడ్డాయని రాష్ట్రంలో సిపిఐ రాష్ట్ర మహాసభలు కూడా ఒంగోలు పట్టణంలో ఆగస్టు 20 నుండి 24వ తేదీ వరకు జరుపుటకు నిర్ణయించి ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలు చురుకుగా జరుగు తున్నా యని ఈలోగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రంలోని పార్టీ శాఖలు, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా మహాసభలు జరుపుకొనవలసి ఉన్నదని వాటిని సకాలంలో నిర్వహించుకొని రాష్ట్ర మహాసభలకు సమాయత్తం కావాలని జిల్లాలోని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అధ్యక్షత వహించగా సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, చిలకలూరిపేట ఏరియా ఇన్చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, గురజాల ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, నరసరావుపేట ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, మహిళా సంఘం నాయకురాలు చెరుకుపల్లి నిర్మల, కార్మిక నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



**గాలివీడు, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30:-**
రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బుధవారం గాలివీడు మండలం, ఆవులశెట్టి పల్లెలోని కొండ్రెడ్డి కృష్ణం మధుసూదన్ రెడ్డి గార్ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండ్రెడ్డి కృష్ణం మధుసూదన్ రెడ్డి టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పి యం విశ్వకర్మ యోజన అర్బన్ ప్రాంతంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

- సింగల్ డిస్క్ పోర్టల్ లో ఎలాంటివి పెండింగ్ ఉండకూడదు
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**పుట్టపర్తి ,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 30:-**
జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి..మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు.పెండింగ్లో ఉన్న అన్నిదరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ సమీక్ష 21 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి.ఏపీ ఐఐ సీ 1, దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి.ఏపీపీ సీబీ 18 దరఖాస్తులు ముందుకు పంపబడ్డాయి మరియు ఒక దరఖాస్తు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్,డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైర్ సర్వీస్ 1 పెండింగ్లో ఉన్నాయి.ఎమ్ ఎస్ ఎమ్ ఈ యొక్క 20 క్లెయిమ్లకు పారిశ్రామిక ప్రోత్సాహకాల మంజూరు పెండింగ్లో ఉంది.పెండింగ్లో ఉన్న అన్ని అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు.పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద పట్టణ స్థాయిలో స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమం అమలపై,గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు,ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని,డిపిఓ సమంత,ఎల్ డి ఎం రమణ కుమార్,కర్మ గారాల శాఖ అధికారి కే కృష్ణమూర్తి, జిల్లా ఫైర్ ఆఫీసర్ హేమంత రెడ్డి,డిక్కీ ప్రతినిధి వెంకటరమణ,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టైటిల్... తాడేపల్లి లో వైఎస్ జగన్మోహన్రెడ్డి ని కలిసిన విడదల రజిని



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, అమరావతి**
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ని మాజీ మంత్రి విడదల రజిని బుధవారం రాజధాని అమరావతి ప్రాంతంలో గల తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

# మాజీ మంత్రి దేవినేని ఉమా ఇంట పెళ్లి వేడుకలో పాల్గొన్న. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.30.
నూతనవధూవరులకుఆశీస్సులుఅందించినఎమ్మెల్యే.
.పలువురు మంత్రులు,సహచర ఎమ్మెల్యేలతో... పెళ్లి మండపంలో సరదాగా గడిపిన ఎమ్మెల్యే రాము
సీనియర్ టిడిపి నాయకులు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుకలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పాల్గొన్నారు..
కంకిపాడులోని ఆయాన కన్వెన్షన్ లో జరిగిన వేడుకల్లో నూతన వధూవరులు దేవినేని నిహస్ - నర్మదలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాము... నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలంటూ నూతన జంటకు ఆశీస్సులు అందించారు.



అనంతరం కళ్యాణ మండప ప్రాంగణంలో మంత్రులు కోలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని,పలువురు సహచర ఎమ్మెల్యేలతో ఎమ్మెల్యే రాము సరదాగా మాట్లాడుతు నవ్వులు పంచుకున్నారు.



సహచర ఎమ్మెల్యేలతో కలిసి కూర్చొని వివాహ వేడుకలను తిలకించిన ఎమ్మెల్యే రాము, సందడి వాతావరణంలో జరిగిన వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.

# పదవీ విరమణ పొందిన ఏ ఎస్ ఐ ను సన్మానించి, అత్మీయ వీడ్కోలు పలికిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్

పల్నాడు బ్యూరో
జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 30.
పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ
పోలీసు శాఖలో చేరి గత 32 సంవత్సరాల కాలం పాటు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన సబ్ (స్పెషల్ బ్రాంచ్) రైటర్ గా విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై ( ఏ ఎస్ ఐ -2838, జి వి ఎస్ ఆర్ ఆంజనేయులు) ను బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.
జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి వారి సాధకబాధకాల్లో మమేకమై సేవలందించే అవకాశం పోలీసుశాఖ లోనే అధికంగా ఉంటుందన్నారు. పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 32 సం'ల కాలం పాటు పోలీసుశాఖ లో సమర్థవంతంగా,



క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించి నందుకు అభినందించారు.
పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగ అనంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు, ప్రఖ్యాతలు తెస్తాయన్నారు.
ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్దత,
అంకితభావంతో పోలీస్‌శాఖకు అందించిన సేవలను పోలీసుశాఖఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు.
సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని, వచ్చిన నిధులను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని,ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.
భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పి జె.వి సంతోష్ , వెల్ఫేర్ ఆర్.ఐ ఎల్ . గోపీనాథ్ ,ఏ ఏ ఓ టీ.దుర్గా ప్రసాద్ పల్నాడు జిల్లా పోలీసు సంఘ అధ్యక్షులు టీ.మాణిక్యాల రావు ,సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ఎస్ఐ కుటుంబరావు లు బెట్టింగ్ ల వలన కలిగే అనర్థాలను గురించి:- చింతలపూడి లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30
చింతలపూడి ప్రతినిధి
ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీస్ ఆదేశాల పై జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు. రవిచంద్ర పర్యవేక్షణలో చింతలపూడి పట్టణంలోని పలు ప్రాంతాల్లో "మిత్రమా - బెట్టింగ్ లు అంటే అప్పులు, అబద్ధాలు, అరెస్టులు" అనే శీర్షికతో అవగాహనకార్యక్రమాలు నిర్వహించిన చింతలపూడి ఇన్స్పెక్టర్ చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్, చింతలపూడి ఎస్ఐ కుటుంబరావు మరియు వారి పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో చింతలపూడి ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బెట్టింగ్ వ్యసనం ఎలా వ్యక్తిగత, కుటుంబ, సమాజ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోందో అనే విషయాలపై వివరంగా ప్రజలకు అవగాహన కల్పించారు.
"బెట్టింగ్ చేస్తే ఓడేది మన జీవితమే" అనే సందేశంతో యువతలో చైతన్యం కల్పించే ప్రయత్నం చేశారు.
బెట్టింగ్ కు బానిసలవుతున్న వారిని గుర్తించి వారికి




మానసిక మద్దతు, సలహాలు అందించేందుకు పోలీస్ శాఖ సన్నద్ధంగా ఉందని తెలియ చేసినారు.
ప్రజలు గోప్యంగా సమాచారం అందించాలంటే డయల్ 112 కు లేదా జిల్లా ఎస్పీ వాట్సాప్ నెంబర్ 9550351100 ను ఉపయోగించ వచ్చని సూచించారు.
చట్ట విరుద్ధంగా బెట్టింగ్, గ్యాంబ్లింగ్ లలో పాల్గొన వద్దని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనడం పట్ల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.
"బెట్టింగ్ అనేది ఒక వ్యసనమే కాదు - అది



జీవితాల్ని నాశనం చేసే సామర్థ్యం కలిగిన శత్రువు. ఇది అప్పులకు, మోసాలకు, చివరికి అరెస్టులకు దారి తీస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఈ మానసిక వ్యాధిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ముందడుగు వేయాలి అని,
పోలీసు శాఖ ప్రజల భద్రతకే కాదు - మార్గదర్శకత్వానికీ మరియు నిబంధనల ఆచరణ కు చింతలపూడి పోలీస్ అధికారులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఇన్స్పెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చినారు

# బ్రహ్మన్న పుత్రుడుకి బ్రహ్మరథం పట్టిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**- అట్టహాసంగా యువ నాయకుడు గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు..!**
**- భారీ బైక్ ర్యాలీతో యువత వేడుకలు..!**

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, మాచర్ల :
మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో మంగళవారం పొద్దుపోయే వరకు అట్టహాసంగా జరిగాయి. ముందుగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంపేట సన్నేగండ్ల లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌతమ్ రెడ్డికి కారంపూడి మండల నాయకులు, యువత ర్యాలీగా కారంపూడి పట్టణంలోకి ఘన స్వాగతంతో తోడ్కొని వచ్చారు. స్థానిక సుద్దగుంతల,



ప్రధాన కూడళ్లలో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకులను కట్ చేసి, అభినందనలు తెలిపారు. అనంతరం దుర్గి మండల కేంద్రం, ఎన్టీఆర్ విగ్రహం వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి, రాయవరం జంక్షన్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి భారీ బైక్ ర్యాలీ, డీజే మోతల నడుమ మాచర్ల పట్టణ పురవీధుల్లో గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.



అనంతరం స్థానిక సొసైటీ కాలనీలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభిమానులు సమక్షంలో భారీ కేక్ కట్ చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన టిడిపి నాయకులు, యువత గౌతమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో మండల టాపర్ గా ఎన్ శివాని

దామరచర్ల మండలం.ఏప్రిల్ 30.
(జనసముద్రం న్యూస్):
పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందినవిద్యార్థులునూరుశాతంఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ సిస్టర్ లిమా మేరీ తెలిపారు,
550 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన ఎన్ శివాని తోపాటు ఆమె తల్లిదండ్రులను శాలువాలతోసన్మానించిమోమెంటోను అందజేశారు,
ఇట్టి సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ లీమా మేరీ మాట్లాడుతూ
పాఠశాలలోని 36 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి నూరు శాతం రిజల్ట్ సాధించారని ఏడుగురు విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి సత్యనారాయణ,కె శ్రీను,ఆర్ హనుమాన్,పి జాన్ పీటర్,సిస్టర్స్ రాణి,యాని తదితరులు పాల్గొన్నారు.



# నరసరావుపేటలో జరిగిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం





జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 30, నరసరావుపేట:
యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )పల్నాడు జిల్లా జనరల్ బాడీ సమావేశం బుధవారం నరసరావు పేట అవ్వారి భావన్నారాయణ భవన్ (ఏఐటీయూసీ )లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. వినుకొండలో 16మంది, సత్తెనపల్లి నియోజకవర్గం లో 19మంది ని తొలగిస్తున్నట్లు డివిజనల్ అధికారి కార్మికులను వారి డ్యూటీ లకు రావద్దు అని చెప్పి తొలగించడం అన్యాయం అని వారిని వెంటనే తిరిగి వారి డ్యూటీ లను వారికి ఇవ్వాలని మరియు ఎమ్మెల్యే లు కుడా పేద కుటుంబాలు అయిన కార్మికులకు తిరిగి వారి ఉద్యోగాలనువారికిఇవ్వాలని,లేనియెడలకార్మికులను,ఇతర కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటం చేస్తాము అని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో పల్నాడు జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి కాసా రాంబాబు పాల్గొని విద్యుత్ కార్మికులు చేయు పోరాటాలకు యూనియన్ మద్దతు తెలుపుతూ అన్ని సంఘాలను ఐక్య పరచి పోరాటంలోకి వస్తాము అని తెలిపినారు. ఈ సమావేశం లో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జాన్ కుమార్ , బాలకృష్ణ , సీపిఐ నగర కార్యదర్శి సత్యనారాయణ రాజు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరుడు శ్రీకాంత్ చారి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30,
బాలాపూర్, రంగారెడ్డి జిల్లా:
తెలంగాణ మలిదశ ఉద్యమానికి తన ప్రాణ త్యాగంతో ఊపిరి పోసిన నల్లగొండ జిల్లా ముద్దుబిడ్డ అమరుడు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డును వారి తల్లి శంకరమ్మ, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న చేతుల మీదుగా అందుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. తెలంగాణ ఉద్యమంలో నిబద్దత, నిస్వార్థంగా పని చేసిన నాలాంటి ఉద్యమకారులను గుర్తించి, సత్కరించిన శ్రీకాంత్ చారి మెమోరియల్ సభ్యులకు, నింగి నేల- మేము సైతం మీ ఆత్మీయ నేస్తం వారికి నా కృతజ్ఞతలు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్ పేట్ పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర భాషా



సంస్కృతి శాఖ వారి సౌజన్యంతో జరిగిన
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభ స్పీకర్ మధుసూదనాచారి, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దళిత నాయకులు



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, మాచర్ల:
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యుడి కాలనీ రోడ్డు సుద్దగుంతల 6 వ వార్డులో జరిగిన సీనియర్ దళిత నాయకుడు పేరుపోగు మార్టిన్ జోసెఫ్ మనవడు మనవరాలు బోరుగడ్డ వారి చి॥ప్రీతి ఇవాంజలి
చి॥ప్రజ్వల్ రాజు నూతన వస్త్ర బహుకరణ మరియు పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించారు.
దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు ,రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి ,ఎం సిపిఐయు డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం,కారు ఢీ - ఒకరు మృతి

చిన్నమండెం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30
అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం లోని మల్లూరు క్రాస్ వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం మరియు కారు ఎదురెదురుగా ఢీ కొన్నాయి.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న చిన్నమండెం కి చెందిన అఫన్ ( 32 సం ) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి గాయపడ్డాడు.సమాచారం అందుకున్న చిన్న మండెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని 108 వాహనం ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం పైపోలీసులు కేసున మోదుచేసిదర్యాప్తుచేపట్టారు..



# భూషణగుళ్ళ గ్రామ దేవత గంగానమ్మ తల్లి 20వ వార్షికోత్సవం




జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. ఏప్రిల్.30.
భూషణగుళ్ళ గ్రామ దేవత గంగానమ్మ తల్లి 20వ వార్షికోత్సవం సందర్భంగా, గ్రామ ప్రజల తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ సమర్పించిన సంపంగి శ్రీకాంత్. వార్షికోత్సవం




సందర్భంగా, ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈ సంవత్సరం కూడా గ్రామ ప్రజలు మరియు భక్తుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి, భక్తులు, గ్రామస్తులు మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామ ఆడపడుచులు వారి కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు మరియు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు వచ్చి పూజా కార్యక్రమాలు మరియు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్ సోలార్ ఎనర్జీ ఆఫీస్ బ్రాంచ్ ను ప్రారంభించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్30
చింతలపూడి పట్టణం, పాత బస్టాండ్ లో గల క్రైస్తపల్లి కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్ సోలార్ ఎనర్జీ ఆఫీస్ బ్రాంచ్ ను ప్రారంభించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆయనతో



పాటు మాజీ ఏఎంసి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, జనసేన పట్టణ అధ్యక్షులు చీదరాల మధుబాబు, బీజేపీ పట్టణ అధ్యక్షురాలు విజయకుమారి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాలలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు 25% ఉచితంగా సీట్లు.

జనసముద్రం న్యూస్ 30/4/2025 : పుల్లలచెరువు ప్రైవేట్ పాఠశాల లో అర్హత కలిగిన వెనుకబడిన విద్యార్థుల కు 25%ఉ చి తం గా సీట్లు మనం జూ రు చేయ బడ తా యని వి ధ్యా శాఖా అధికారులు శా మ్యూల్ జాన్,ఇం దిరప్రసాద్ తె లి పారు ఈ సందర్భంగా మండలవిద్యా శాఖ అధికారులు మాట్లాడుతూ అర్హత కలిగిన 5సంవత్సరాలనుండి 1వ తరగతి చేరా బో యేవిద్యార్థులు ఆన్లైన్ నందు మే నెల 2వ తేదీనుడి రిజిస్ట్రేషన్ చే చు కూవాలని తెలిపారు

## ఒంటిమిట్ట ఎంపీపీకి శుభాకాంక్షలు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 30: ఒంటిమిట్ట మండలం యం. పి. పి. గా ప్రమాణం స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టిన నల్లగొండు. లక్ష్మీదేవి కి శుభాకాంక్షలు తెలిపిన మండలతెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, మరియు ఎస్.సి. సెల్ సభ్యులు యం. పెద్ద సుబ్బయ్య తదితరులు ఎంపీపీ లక్ష్మీదేవి సారథ్యంలో ఒంటిమిట్ట మండలం ప్రగతి పథంలో పయనించాలని వారు ఆకాంక్షించారు



## కదిరి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్





కదిరి, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 30: కదిరి ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని బుధవారం కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నూతనప్రభుత్వ ఆస్పత్రి గదులను తిరిగి పరిశీలించారు. కాంట్రాక్టర్ కు పలు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై విరిగిపడిన చెట్లు: తొలగించిన భీమారం ఎస్సై కే శ్వేత






జనసముద్రం న్యూస్ భీమారం ఏప్రిల్ 30: మంచిర్యాల-చెన్నూరు ప్రధాన రహదారి పై బుధవారం సాయంత్రం వీచినా గాలులకు చెట్లు రోడ్డుపై పడడంతో భీమారం ఎస్సై కే శ్వేత జెసిబి వాహనంతో చెట్లను రోడ్డుపై నుంచి తొలగించారు, భీమారం ఎస్సై కే , శ్వేత మాట్లాడుతూ రోడ్డుపై నిరంతరం వాహనాలు రోడ్డుపై వెళ్తాయని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున చెట్లను తొలగించడం జరిగిందన్నారు

## అంబలికేంద్రాన్ని ప్రారంభించిన:బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్





జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30: డిండి :- నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని స్మర్ణ స్వస్థత ప్రార్ధన మందిరం వారు పాస్టర్ ఇ.మణెమ్మ ఆధ్వర్యంలో డిండిలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం వేసవి అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కంబలి కేంద్రాన్ని అంబలి కేంద్రాన్ని బిఆర్ఎస్ డిండి టౌన్ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పున్న లింగమయ్య,పీర్ మహమ్మద్, బిఆర్ఎస్వి డిండి మండలాధ్యక్షుడు గుర్రం సురేష్,జంతుక రేణయ్య, పుణ్యమూర్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యాగంటి మల్లికార్జున రావు



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30. హైదరాబాద్ కృష్ణ కన్వెన్షన్ హాల్ నందు మాచర్ల టీడీపీ నాయకుడు కోట హనుమంతరావు గారి కుమారుడు డాక్టర్ కోట వాసు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు .

## పదవ తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

దామరచర్ల మండలం.

ఏప్రిల్ 30.(జనసముద్రం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండల పరిధిలోని బోత్తలపాలెంలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ పోతురాజు నరహరి ప్రకటనలో తెలియజేశారు,ఇట్టి సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలలో అత్యధిక మార్కులు జాల విష్ణు 507,జాల విశాల్ 505,రమావత్ సిద్దు 499,యర్రమద సిరి దివిజ 499 మార్కులు

సాధించారని ఇటువంటి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక,తల్లిదండ్రుల సహకారం మరియు పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉదయం,సాయంత్రం స్టడీ



అవర్స్ కల్పించడం మరియు అల్పాహారం విద్యార్థుల శ్రమకు తోడ్పాటుతో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు,అలాగే తమ ఉపాధ్యాయుల బృందం యొక్క సమిష్టి కృషితో ఫలితాలు మెరుగ్గా సాధించామని వారిని అభినందించారు.

## జాతీయ రోడ్డు విస్తరణ వలన అదనంగా సేకరించిన భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం

## త్వరితగతిన రైతులు కు అందజేయాలి:జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 30 :- జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పెనుగొండ ఆర్డీవో ఆనంద్,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ కదిరి ఆర్డీవో శర్మ, ధర్మ వరం ఆర్డీవో మహేష్ మరియు సంబంధిత తహసిల్దారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి అదనంగా భూ సేకరణ నిర్వహించడం జరిగింది. వాటికి సంబంధించిన రైతుల వివరాలు సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరిహారం త్వరితగతిన నష్ట పరిహారం అందించే విధిగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. వీలైనంత ఈ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్ హెచ్ 716 (జి) బి.కొత్తకోట నుండి గోరంట్ల,గోరంట్ల నుండి హిందూపూర్,ప్యాకేజ్ నెంబర్ 2,టుఎన్ హెచ్ 544 బెంగళూరు ఎకడప విజయవాడ,ఎన్ హెచ్ 342 ముదిగుబ్బ - పుట్టపర్తి,పుట్ట పర్తి నుండి కోడూరు,ఎన్ హెచ్ 42 బత్తలపల్లి -ముదిగుబ్బ, ఎన్ హెచ్ 42 కదిరి కి సంబంధించి ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ వివరాలు పెండింగ్ పనులపై జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. ముఖ్యంగా భూసేకరణ పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని,అలాగే నష్టపరిహారాన్ని అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా రైతు లబ్ధిదారులకు అందించాలని సూచించారు.

భూసేకరణ లో భాగంగా మంజూరైన నష్టపరిహారం అందించడంలో ఏమైనా కుటుంబ కోర్టు కేసులు పెండింగ్ ఉన్నట్లయితే వాటన్నింటినీ కోర్టులో డిపాజిట్ చేయుటకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా అదనంగా సేకరించినటువంటి భూములకు గ్రాఫ్ట్ అవార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భూమిని సబ్ డివిజన్ చేసేటప్పుడు ఎమ్మార్వోలు జాగ్రత్తగా చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో ల్యాండ్ ఎక్వుజైషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య పుట్టపర్తి తహసీల్దార్ కళ్యాణ్,కొత్తచెరువుడిటిబాలఆంజనేయులు,హిందూ పురము వెంకటేష్,తలపుల రెడ్డి శేఖర్,కదిరి మురళి కృష్ణ,డిటి మహబూబ్ బాషా, గోరంట్ల చిలమత్తూరు, ముదిగుబ్బ నారాయణస్వామి, బుక్కపట్నం ఎమ్మార్వో కేషబీనా,ఓడిసి,ధర్మవరం , మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం

**- రాష్ట్రంలో 10,954 గ్రామాల్లో జూన్ 2 నుండి ఆగస్టు 15 వరకు రెవెన్యూ సదస్సులు**

**- భూ భారతి చట్టం రూపకర్త రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ డైరెక్టర్ సునీల్ వెల్లడి**



కొత్త లింగాలలో జరిగిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సునీల్



భూభారతి చట్టం అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి జనసముద్రం ఏప్రిల్ 30: రాష్ట్రంలో భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తారని భూభారతి చట్టం రూపకర్త రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ సునీల్ వెల్లడించారు. మండలంలోని కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన భూభారతి అవగాహన మండల స్థాయి సదస్సు తహసిల్దార్ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ రైతులు తమకు పాస్ పుస్తకాల్లో భూమి సంబంధించిన మ్యాప్ కావాలని తాసిల్దారులకు దరఖాస్తు ఇస్తే లైసెన్సు సర్వేయర్ ద్వారా భూమిని కొలిచి మ్యాప్ కూడా పాస్ పుస్తకం లో అచ్చు వేసి రైతులకు అందజేస్తారని వెల్లడించారు. గతంలో పహానిల్లో మార్పులు చేర్పులు చేశారని ఈ చట్టం ద్వారా సంవత్సర కాలం పాటు కంప్యూటర్లో ఉండే పహానిలు మారకుండా ఉండడానికి ప్రతి ఏడాది రికార్డులను భద్రపరచటం జరుగుతుందని తెలిపారు. రైతులు కోర్టులకు పోవాల్సిన పనిలేదని ఆర్డీవో, జిల్లా కలెక్టర్ స్థాయిలలో వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు న్యాయ సహాయం రెవిన్యూ అధికారులే అందిస్తారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు భూదార్ కార్డులు అందించడం జరుగుతుందని అన్నారు.

రాష్ట్రంలో 10954 రెవిన్యూ గ్రామాల్లో జూన్ 2 తేదీ నుండి ఆగస్టు 15 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉందని తెలిపారు . రైతులకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలు అందజేయడంతో పాటు భూ సమస్యలను ఎప్పటికప్పుడు తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయలవీరభద్రం, హనుమంతరావు, ఎంపీడీవో రవీందర్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారదేవి, వెలుగు ఏపిఎం శ్యామ్, డిప్యూటీ తాసిల్దార్ రఫీపలువురు అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

**- పేదలకు అండగా సీఎం సహాయనిధి**

**- వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలి**

**- మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.30) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ పేదలకు బాసటగా సిఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగాబండారురామకృష్ణకి27,500/రూపాయలు, అదేవిధంగా ఆశ్ర బేగంకి 60,000/-రూపాయలు మంజూరైన విలువైన చెక్కులు,లబ్ధిదారులకు పంపిణీ చేశామని. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.

చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,కూతడి రవీందర్, మాజీ సర్పంచ్ రమేష్,ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, మాజీ వార్డు సభ్యులు సల్లూరి నర్సింగ్ రావు, ఉపాధ్యక్షుడు నాగరాజు,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షుడు కేశవపట్నం ఆంజనేయులు పంతులు,వేమన రెడ్డి,మల్లేష్ యాదవ్,మెరుగు నరేష్,రాములు నాయక్,వెంకటేష్,నాయకులు శశిధర్,ఖయ్యూం, యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్, అశ్రాఫ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ, ప్రైవేటు,పదవ తరగతి పరీక్షలలో 100/ వంద శాతం ఉత్తీర్ణత సాధించిన జన్నారం మండలం

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30 :
మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జన్నారం మండలానికి చెందిన ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి విజయకుమార్ తెలిపారు. మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలలో కేజీబీవీ తోపాటు మూడు ప్రైవేటు రాఘవేంద్ర లిటిల్ హాన్స్, స్లేట్స్, శ్రీకృష్ణవేణి ప్రైవేటు పాఠశాలలు మొత్తం విద్యార్థులు 620 మంది పరీక్షలు రాయగా, 100% ఉత్తీర్ణతో 620 మంది ఎంఈఓ తెలిపారు. మండలంలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన రాథోడ్ యోగేశ్వర్ 600 మార్కులకు 582 మార్కులు సాధించి మండల మొదటి స్థానంలో నిలిచారు, వేల్పుల నరేందర్ 570 మార్కులు సాధించారని వారు అన్నారు. అదేవిధంగా రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థిని యమ్, సైనిత 600 మార్కులకు





570మార్కులు సాధించి ఆ పట్టణ కేంద్రంలో స్కూల్ మొదటి స్థానంలో నిలిపినందుకు ఆ స్కూల్ చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ అభినందించారు.
వారితోపాటు 500 పైగా మార్కులు సాధించిన టి సిరివెన్నెల, బి గంగోత్రి, ఆరే అభిరామ్, ఎన్ సహస్ర రెడ్డి, డి మానస, జై నవ్య శ్రీ, ఆరే అక్షయ, ఐ వైష్ణవి, టి హరిణి విద్యార్థిని విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని ఆ స్కూల్ పాఠశాల యజమాన్యం, హర్షం తెలియజేస్తూ విద్యార్థులను అభినందించారు.

## నల్లరాతి శిలల నుంచి జీవం పోసుకున్న అద్భుత కళాఖండం యాదాద్రి క్షేత్రం.!

**- ఆలయ నిర్మాణంలో పాల్గొన్న కార్మికులకు-కర్షకులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు**
**-బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా : ప్రపంచవ్యాప్తంగా కార్మికుల కృషి మరియు విజయాలను గౌరవించడానికి అంకితం చేయబడిన ఒక ప్రత్యేక రోజు. ఆర్థిక వృద్ధి మరియు సామాజిక పురోగతిని నడిపించడంలో కార్మికులు పోషించే కృషి, అంకితభావం మరియు ముఖ్యమైన పాత్రను గుర్తించే సమయం ఇది. కార్మిక దినోత్సవం కార్మికుల హక్కులు, న్యాయమైన వేతనాలు మరియు సురక్షితమైన పని పరిస్థితుల కోసం వాదించడంలో కార్మిక ఉద్యమం యొక్క చారిత్రాత్మక పోరాటాలు మరియు విజయాలను గుర్తుచేస్తుంది. తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లాలోని, యాదాద్రి ఆలయ నిర్మాణంలో అద్భుత శిల్పకళా సౌందర్యం, తరతరాలపాటు సగర్వంగా తలుచుకునేలా చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోయేలా తెలంగాణ ఆధ్యాత్మిక రాజధాని యాదాద్రి ఆలయాన్ని నిర్మించిన కార్మిక సోదరులకు, కర్షకులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్






## మే డే ను విజయవంతం చేయండి



♦సిపిఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్..
♦సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్..

దామరచర్లమండలం.ఏప్రిల్ 30.(జనసముద్రం న్యూస్): భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సిపిఐ పార్టీ పేదల పక్షాన పోరాడిందని వెట్టి చాకిరిని విముక్తి చేసేందుకు ఎనిమిది గంటల పని దినం కోసం నాడు పేదల పక్షాన పోరాడి 8 గంటల పని దినాన్ని సాధించడం జరిగిందని సిపిఐ కార్యదర్శి లింగ నాయక్,సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు,మేడే కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కేంద్రంలో సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి లింగానాయక్ పాల్గొని మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు మండల కేంద్రంలో జరగబోయే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఇట్టికార్యక్రమంలోదర్శనంవినయ్,వెంకన్న,సదానాయక్, దాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30
మహబూబాబాద్ పట్టణ పరిధిలో గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు ఎస్ ఎస్ ఈరోజు వెలుబడిన పదవ తరగతి ఫలితాలలో గాదె రుక్మ రెడ్డి మెమోరియల్ హై స్కూల్ విద్యార్థులు చరిత్ర సృష్టించారు జిల్లాలో అత్యధికమైన మార్కులతో నెంబర్ వన్ స్థానంలో నిలిచారు 600 మార్కులకు గాను 566: పైగా 27 మంది విద్యార్థులు555 పైగా 20 మంది విద్యార్థులు 500 పైగా పదిమంది సాధించారు
అనూష. 566 సంతోష్. 561 ,పుష్ప. 555,500పైగా 20మంది విద్యార్దులు 400పైగా 27మంది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన గాదె రుక్మ రెడ్డి మెమోరియల్హై స్కూల్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్ధులకు మరియు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు




శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల యాజమాన్యం రీనా.గోపికృష్ణ రజిత.మాధవ్.కమ్మగాని కృష్ణమూర్తి

## మద్ది కల్ గ్రామంలో బోర్ వెల్ ఏర్పాటు

జనసముద్రం న్యూస్, భీమారం ఏప్రిల్ 30:
భీమారం మండలంలోని మద్దికల్ గ్రామం లోని ఎస్సీ కాలనీలోత్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే బోర్ వెల్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు



## నూతన వధూవరులకు మండల నాయకుల ఆశీర్వాదం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30
మహబూబాబాద్జిల్లా కేసముద్రం మండలం కేసముద్రం మున్సిపాలిటీ స్టేషన్ కి చెందిన ఆర్టిఏ మెంబెర్ రావుల మురళీ అన్న రావుల రేఖ-రమేష్ ల కుమార్తె అను రక్షిత వివాహము హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం పెళ్లి కుమారుడు చందన్ కుమార్ తో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు కదిరి సురేందర్,రావులశ్రీనాథ్ రెడ్డి,తొనుపునూరి వెంకటేశ్వర్లు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ పందుల సంజీవ లు,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని కోరుకున్నారు..

## పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని రెండవ స్థానం సాధించిన చైతన్య హై స్కూల్

వెల్దండ,మే,01(జనసముద్రం న్యూస్)
వెల్దండ మండలం చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ దశరథం గౌడ్ మాట్లాడుతూ పాఠశాల 2017 లో స్థాపించి నాటినుండి నేటి వరకు క్రమశిక్షణ,విద్య బోధన చేస్తూ,తనదైన శైలిలో మండల, జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తుందని తెలిపారు.బుధవారం రోజున వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో వెల్దండ మండలంలో రెండవ స్థానాన్ని సాధించిన చైతన్య హై స్కూల్ విద్యార్థి బొద్దం వర్షిత 502/600 అలాగే కంటం హరిణి 498/600 తో ప్రభంజనం సృష్టించారని తెలిపారు, పాఠశాలలో మొత్తం 15 మంది విద్యార్థులలో 15 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అలాగే ప్రతి సంవత్సరంలాగే ఈ విద్యా సంవత్సరం లో మంచి



ర్యాంకులను సాధించామని ధీమా వ్యక్తం చేశారు,
అనంతరం మండల స్థాయి సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ దశరథం గౌడ్ మరియు ప్రిన్సిపల్ భీమమ్మ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు

తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు
యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి
మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

## భూభారత్ చట్టంలో ప్రతి భూ సమస్యలుశాశ్వతంగా పరిష్కారం

### ప్రతి గ్రామ భూ సమస్యలు పేద ప్రజలకు రైతులకు రెవెన్యూ అధికారులు వచ్చి సమస్యలు పరిష్కారం





జనసముద్రం జిల్లా న్యూస్
యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి పట్టణంలోని గంజ్ మార్కెట్ యార్డ్ నందు భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో హజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆర్డీవో క్రిష్ణా రెడ్డి అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి ఎమ్మార్వో అంజిరెడ్డి అధికారులు, నాయకులు, మహిళలు, రైతులు పాల్గోన్నారు...

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..**

గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు అనుభవించారని, భూభారతి చట్టంతో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.గ్రామాలకు రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలు పరిశ్కరిస్తారని అన్నారు..

పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు భూభారతి చట్టాన్ని సీయం రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి వర్గం ప్రారంభించిందన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు.

గత బీఆరెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, వారు చేసిన భాకీలకు అసలు, వడ్డీలు కడుతూనే.. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇస్తున్నామని, సన్నాలకు రూ. 500 బోనస్,ఇందిరమ్మ ఇండ్లు, రూ. 500 సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 40 శాతం మెస్ చార్జీలు పెంపు, సమీకృత గురుకుల పాఠశాలలు, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం,పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు,ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ తంగాలపల్లి రవికుమార్ బర్రె జాంగిర్ గ్రంథాల చైర్మన్ అవేస్ చిప్స్, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు ,వెంకటేశ్వర్లు కూర వెంకటేష్ పిట్టల బాలరాజ్ శ్యామల రవీందర్, ఎలిమినేట్ కృష్ణారెడ్డి చెక్కుల వెంకటేష్,

## పిల్లలు ఆత్మవిశ్వాసం మానసిక విశ్వాసం పెంపొందించడానికి ఆటలతో క్రికెట్ బాల్స్ అండ్ కిట్ అందజేత..

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

భువనగిరి లో బి ఆర్ ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, భువనగిరి పట్టణంలో విద్యానగర్ కాలనీ ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసారు, ఆ సందర్భంలో అక్కడ రోడ్ ప్రక్కన ఉన్న స్థలంలో ఆడుకుంటున్న పిల్లల్ని చూసి, వాలని మోటివేట్ చేయడానికి, వాళ్లదగ్గర సరియైన అట వస్తువులు లేక, వాలని అతనికి కార్ లో ఎక్కించుకొని, స్పోర్ట్స్ షాప్ కి తీసుకెళ్లి అందరికి బ్యాట్, బాల్స్, ఒక కిట్ ఇపించి, ఇంటిదగ్గర వదిలి, పిల్లలు మంచిగా చదువుకొని,ఆటలు ఆడి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ప్రోత్సహించాడు,

ఈ కార్యక్రమం లో భువనగిరి సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు నక్కల చిరంజీవి యాదవ్, పబ్బతి హరికిషన్ గౌడ్, గుండెబోయిన సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాల టాపర్ కు సన్మానం చేసిన మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.30)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలంలోని జమీలాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టాపర్ గా నిలిచిన రాయరావుపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సమీర్ ను ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ సన్మానించడం జరిగింది.పదవ తరగతి పరీక్షల్లో 535 మార్కులు సాధించి ఆ పాఠశాల టాపర్ గా నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఈ సందర్భంగా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సమీర్ తల్లిదండ్రులను అభినందించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## పకడ్బందీ వ్యూహంతో అత్యుత్తమ విద్యా ఫలితాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30

మహబూబాబాద్ జిల్లా పాఠశాలలు,వసతి గృహాలు అన్ని విద్య సంస్థలకు జిల్లా అధికారులను ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ

జిల్లాలో (162) పాఠశాలలలో 100% ఉత్తీర్ణత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఆంద్రూ రవీందర్ రెడ్డి జిల్లా లోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు 201 లో 162 పాఠశాలలు 100% results సాధించినవి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 582,580,579,574,563మార్కులుసాధించినారు .మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే పదవ తరగతి ఫలితాలలో మొదటి స్థానంలో రావడానికి గల కారణాలు నవంబర్ నెల నుండి ప్రత్యేక తరగతులు పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళలో నిర్వహించడం, విద్యార్థులకు స్పెషల్ టెస్టులు, వీక్లీ టెస్టులు గ్రాండ్ టెస్టులు, ప్రీఫైనల్స్ నిర్వహించి, అట్టి పరీక్ష పేపర్లను వెంటవెంటనే వాల్యుయేషన్ చేసి వాటిలో విద్యార్థులు చేస్తున్న తప్పులని సరిచేసి విద్యార్థులు ఇంకా ఎక్కువ అభివృద్ధి కావడానికి సబ్జెక్టు టీచర్లు ,హెడ్మాస్టర్లు నిరంతర పరిశ్రమ పర్యవేక్షణ చేశారు, అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షల ముందు వరకు స్కూల్ కి హాజరయ్యేలా విద్యార్థులని, వారి తల్లిదండ్రులని ప్రోత్సహించి రేపు ఎగ్జామ్ అనే వరకు కూడా జిల్లాలోని ఏ విద్యార్థి కూడా పాఠశాలకు గైర్హాజరు కాకుండా తగిన చర్యలు చేపట్టడం జరిగినది. అదేవిధంగా ఏ విద్యార్థి అయినా ఏ కారణం చేత అయినాపాఠశాలకిరానియెడలఅట్టి ప్రధానోపాధ్యాయులు వారి తల్లిదండ్రులను సంప్రదించి వారు పాఠశాలకు వచ్చేలా తగిన చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులు కేవలం పుస్తకాలు మాత్రమే కాకుండా వారికి అదనపు సమాచారము నిమిత్తము స్టడీ మెటీరియల్స్ జిల్లాలోని అన్ని



పాఠశాలల విద్యార్థులకు దాతల సహాయంతో స్టడీ మెటీరియల్ అందింపచేసే కార్యాచరణ నవంబర్ నెలలోనే నిర్వహించడం జరిగింది. దానివలన విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలే కాకుండా అదనపు సమాచారం నిమిత్తం స్టడీ మెటీరియల్ ఉపయోగపడింది. ఇంకా సబ్జెక్టు ఫోరమ్స్ తో సమావేశాలు నిర్వహించి ప్రతి సబ్జెక్టులో మెలకువలు,విద్యార్థులు సులభంగా పరీక్షలో విజయం సాధించే పద్ధతులు అందరు పాఠశాలల్లో ఉపయోగించేలా తగిన కార్యాచరణ చేపట్టబడినది. అంతేకాకుండా సబ్జెక్టు ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయులు ప్రతి పరీక్ష తర్వాత సమీక్ష నిర్వహించి విద్యార్థుల పురోగతిని పరిశీలించి వెనుకబడిన విద్యార్థులకు కావలసిన సహాయాన్ని అందజేయడం జరిగినది. జిల్లా స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశము, వాటిలో విద్యార్థుల యొక్క ప్రగతికి సంబంధించిన రివ్యూ కూడా గౌరవ కలెక్టర్ గారి పర్యవేక్షణ లో చేపట్టడం ఈ విజయానికి దోహద పడింది.

జిల్లాలోని ప్రతి విద్యాసంస్థ వసతిగృహం పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. వారు నిరంతరం పర్యవేక్షణ చేయడం ద్వారా ఇట్టి ఫలితాలు సాధ్యమైనవి.

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ల నిరంతర సమీక్షలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, డిఈఓ రవీందర్ రెడ్డి తెలిపారు,

ఫలితాలు వెలబడిన అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన విద్యాశాఖ అధికారులు, డిఈఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సైన్స్ ఆఫీసర్ అప్పారావు, ఏడి రాజేశ్వరరావు, ఏసీజీఈ శ్రీరాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పూర్ణచంద్రర్ , అజాద్ చంద్ర శేఖర్, విజయ కుమారీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియం ఎక్స్ప్లోరింగ్ లో పేలుడు ఘటన సందర్శించిన విప్ బీర్ల ఎంపీ చామల





జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లి లో ఉన్న ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్స్ కంపెనీలో పేలుడు జరిగినటువంటి ప్రదేశాన్ని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు

**ఎంపీ చామల:**అక్కడ జరిగినటువంటి తీరును కంపెనీయాజమాన్యంతోచర్చించిచనిపోయినటువంటి బాధితులకు ఎక్స్గ్రేషియా దగ్గరుండి ఇప్పించడం జరిగింది. అలాగే క్షతగాత్రులకు సరైనటువంటి వైద్యం అందే వరకు కంపెనీ యాజమాన్యం బాధ్యత వహించాలని ఎంపీ చామాల కోరడం జరిగింది.

ఇలాంటిసంఘటనలుజరగకుండాచూసుకోవాల్సినటువంటి బాధ్యత కంపెనీ మీద ఉందని హెచ్చరించడం జరిగింది.

అలాగే ఈ కంపెనీకి సంబంధించి ముందు జరిగినటువంటిసంఘటనలుఇప్పుడుజరిగినటువంటి సంఘటనలు అన్నీ కూడా మొత్తం పార్లమెంటరీ బోర్డుకు కంప్లైంట్ చేస్తానని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా హెచ్చరించడం జరిగింది ఘటన జరిగిన తీరు చాలా బాధ కలిగించిందని ఆవేదన కలిగించిందని చనిపోయినటువంటి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram